# రైతుబజార్లోని పండ్లను మగ్గబెట్టే గోదాం రైపెనింగ్ !

**రైతులకు అందుబాటులోకి వచ్చిన రైపినింగ్ ఛాంబర్!**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 17 :**మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులు, విశాఖ జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు తమ రైతుబజార్లోని పండ్లను మగ్గబెట్టే గోదాం రైపెనింగ్ ఛాంబర్ను రిపేర్ చేయించి రైతులకు అందుబాటులోకి తీసుకు వచ్చామని ఎంవిపి కాలని రైతుబజార్ ఎస్టేట్ ఆఫీసర్ వరహాలు మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈరోజు నుండీ రైతు బజార్లోని రైతులందరూ దీనిని వినియోగించుకో వచ్చున్నా రు. మంగళవారం దీనిలో 14 టన్నుల బరువు గల రిలయన్స్ అరటి పండ్లను మగ్గపెడుతున్నా రన్నారు. ఈ అరటి పండ్లు ఇథిలిన్ గ్యాస్ ద్వారా మగ్గ పెట్టడం జరుగుతుం దన్నారు. ఇథిలిన్ గ్యాస్ తో మగ్గ బెట్టిన పండ్లు తినడం వల్ల ఎటువంటి అనారోగ్య సమస్యలు రావన్నారు.



పెన్ పవర్

ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# విద్యార్థులకు, పరిశ్రమలు, ఫార్మా కంపెనీల ప్రతినిధులకు, జిల్లా ప్రజలకు పిలుపు







- విశాఖలో జూన్ 21 న జరిగే యోగా దినోత్సవ న్ని విజయవంతం చెయ్యాలి
- ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర
- నిత్యజీవితంలో యోగాను భాగం చేసుకోవాలి
- రాష్ట్ర పర్యాటక మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, అనకాపల్లి జూన్ 17 :** విశాఖపట్నం ఆర్.కె.బీచ్ లోజూన్ 21వ తేదీ శనివారం ఉదయం జరగనున్న 11వ అంతర్జాతీ య యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర ఎక్సైజ్, బూగర్భగనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర విద్యార్థులకు, పరిశ్రమలు, ఫార్మా కంపెనీల ప్రతినిధులకు, ప్రజాప్రతినిధులకు జిల్లా ప్రజలకు పిలుపు నిచ్చారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఇంచార్జి మంత్రి అధ్యక్షతన జూన్ 21 విశాఖ పట్నం ఆర్ కె బీచ్ వద్ద జరగనున్న 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమం పై రాష్ట్ర పర్యాటక మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, రాష్ట్ర హెూం మరియు విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత, ఆంధ్రప్రదేశ్ శాసన సభా స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, అనకాపల్లి లోకసభ ఎం.పీ సిఎం రమేష్, అనకాపల్లి, పెందుర్తి, చోడవరం, యలమంచిలి, వి మాడు గుల శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మరియు నియోజకవర్గాల ఇంచార్జిలు, నియోజకవర్గల ప్రత్యేక అధికారులతో కలిసి సమీక్ష నిర్వహిం చారు ఇంచార్జి మంత్రి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలిసి 11వ అంతర్జాతీ య యాగా దినోత్సవాన్ని జూన్ 21న విశాఖ లో నిర్వహిం చుటకు నిర్ణయించిన మీదట దాదాపు 5లక్షల మందితో యోగా చేయుటకు నిర్ణయించడం జరిగిందని, అదే రోజున రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా, మండల, గ్రామలలో ప్రజలు పెద్ద ఎత్తున యోగా చేయాలన్నారు. అనకాపల్లి జిల్లా నుంచి సుమారు 60 వేల మంది జనాభా తరలించుట కు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారుల కు ఆదేశించారు. యోగాసనాలు వేసే ప్రదేశానికి ఉదయం 5.00 గంటలకు చేరుకో వాలన్నారు. విశాఖలో జరిగే అంతర్జాతీయ యోగా కార్యక్ర మంలో స్వచ్ఛందంగా అచ్చుతాపురం, నక్కపల్లి, పరవాడ పరిశ్రమలలో మరి యు ఫార్మా కంపెనీలలో పనిచేసే కార్మికులు, జిల్లా లో అన్ని పాఠశాలల, కాలేజీల విద్యా ర్థులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు అందరూ పాల్గొని అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవం తం చేయాలన్నారు.రాష్ట్ర పర్యాటక మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా జూన్ 21న విశాఖలో నిర్వహిం చే యోగా కార్యక్రమాన్ని ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డుతో పర్యవేక్షిస్తున్నారన్నారు. రాష్ట్ర నలు మూలల నుంచి అన్ని వర్గాలు వివిధ స్థాయిలో వివిధ ప్రాంతాలలో ప్రజలు అందరూ భాగస్వా ములై అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రేపు విజయవాడలో రాష్ట్ర స్థాయి యోగా పోటీలలో గెలుపొందినవారికి అవార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి రోజు యోగా చెయ్యడం వల్ల ఆరోగ్యంగా ఉంటామని అందువల్ల ప్రతి ఒక్కరూ విధిగా రోజు యోగ సాధన చేసినట్లయితే మనుషులు రోగాలు బారిన పడకుండా ఆరోగ్యంగా, సంపూర్ణంగా, ప్రశాంతంగా జీవిస్తారని. ప్రతి ఒక్కరూ నిత్యజీవితంలో యోగాను భాగం చేసుకోవడం ద్వారా మానసిక ప్రశాంతతతో సమర్థవంతంగా విధులు నిర్వర్తించవచ్చన్నారు.రాష్ట్ర హెూంశాఖ మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవం తం చేయుటకు నెలరోజుల నుంచి జిల్లా లో యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగు తుందన్నారు. పరవాడ, అచ్యుతాపురం, నక్క పల్లి పారిశ్రామిక వాడల్లో మూడు యోగా కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రివర్యులు నిన్న విశాఖ వచ్చి స్వయంగ యోగా దినోత్సవ ఏర్పాట్లు పరిశీ లించి అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారన్నారు.రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ అదికారులు, ప్రజాప్రతినిదులు, ఫార్మా కంపనీ లు, పరిశ్రమల ప్రతినిధులతో సమన్వయం చేసుకొని అందరం కలిసి కార్యాక్రమాన్ని విజ యం చేయాలన్నారు. అనకాపల్లి లోక్ సభ ఎంపి సియం రమేష్ మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా జాగ్రత్త వహించాలని జిల్లా ఎస్పీ ని కోరారు. జిల్లాయంత్రాంగం అంతా సమన్వయంతో పనిచేసి కార్యకమాన్ని విజయవంతం చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ ఈ నెల 11వ తేదిన విశాఖలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం కోసం అనకాపల్లి జిల్లా నుంచి పాఠశాలలు మరియు కళాశాలల 27,215 మంది విద్యార్థులు, మరియు జిల్లాలో అన్ని మండలాల నుండి 2400 మంది ప్రజలు పాల్గొంటారని, వీళ్ళని వివిధ మండలల నుండి తీసుకువెళ్ళుటకు 825 బస్సులను ఏర్పాట్లు చెయ్యడం జరిగిందన్నారు. అంతేకా కుండా భీమవరం నుంచి కూడ 200 ప్రత్యేక బస్సులు తీసుకురావడం జరుగుతుం ద్నారు. వీరికి జియో ట్యాగింగ్ కుడా చేయడం జరుగు తుందన్నారు. విద్యార్థులను బస్సులలో తీసుకువెళ్లి మరియు తిరిగి వారి గృహాలకు చేర్చే వరకు ప్రతి ఒక్క బస్సులో ఇద్దరు టీచర్లను ఉండేలా చూసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారికి తెలిపారు. పరవాడ, అచ్యుతాపురం, నక్కపల్లి పారిశ్రామిక వాడలో వివిధ పరిశ్రమలు, ఫార్మా కంపెనీలలో పనిచేసే 25000 మంది కార్మికులు పాల్గొంటారని, కార్మికులను కంపెనీ బస్సులలో తరలించాలని కంపెనీ యాజమాన్యానికి ఆదేశించారు. యోగా దినోత్సవంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఒక టీ-షర్టు,యోగా మ్యాట్ ఇవ్వడం జరుగుతుం దన్నారు. కలక్టరేట్లో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ జిల్లా నుంచి యోగా ప్రదేశానికి చేరుకొనుటకు రెండు మార్గాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఒకటి సబ్బవరం వేపగుంట హనుమంతవాక, రెండో రూటు లంకెలపాలెం, గాజువాక, ఎన్ ఎడి, అడవివరం, హనుమంతవాక జంక్షన్ మీదుగా ఆర్కే బీచ్ చేరుటకు గుర్తించడం జరిగిందన్నారు. యోగా కార్యక్రమానికి అనకాపల్లి జిల్లాలో వివిధ మండలాల నుండి వెళ్లే బస్సులకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామన్నారు.

ఈ సమావేశంలో శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, పంచకర్ల రమేష్ బాబు, సుందరపు విజయ్ కుమార్, బండారు సత్యనారాయణ మూర్తి, కెయస్ఎన్ రాజు, పలు జిల్లాల శాసనసభ్యులు, జిల్లా రెవిన్యూ అధికారి వై సత్యన్నారాయణ రావు, వివిధ రాష్ట్ర కార్పొరే షన్ల చైర్మన్లు, నియోజకవర్గాల ప్రత్యేక అధికా రులు, జిల్లా రవాణా శాఖ అధికారి జి మనో హర్, యోగాంధ్ర జిల్లా నోడల్ అధికారి కె మనోరమ, జిల్లా ఆయుష్ అధికారి డాక్టర్ కె లావణ్య, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# "తల్లికి వందనం" డబ్బులు జమ

## కాకపోవడంతో తల్లిదండ్రుల్లో ఆందోళన







**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జూన్ 17:**రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీగా ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన "తల్లికి వందనం" పథకంలో జమకావలసిన డబ్బులు రాకపోవడంతో పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. కొన్ని కుటుంబాల్లో ఒక్కో తల్లి వద్ద ఇద్దరు పిల్లలు చదువుతున్నా, కేవలం ఒకరికి మాత్రమే డబ్బులు జమ కావటం తల్లిదండ్రుల్లో కలకలం రేపుతోంది.అర్హుల జాబితాలో పేరు ఉండి కూడా ఖాతాలో డబ్బులు పడకపోవటం, కొంతమంది విద్యార్థుల పేర్లు అర్హులా లేదా అనర్హులా అనే జాబితాల్లో ఏవీ లేకపోవటంతో తల్లిదండ్రులు స్థానిక సచివాలయాలకు పరుగులు తీస్తున్నారు. తాము ఎలా గ్రీవెన్స్లో ఫిర్యాదు చేయాలో, లేదా పునః పరిశీలనకు ఎలా దరఖాస్తు చేయాలో తెలియక అయోమయానికి గురవుతున్నారు.సచివాలయాల వద్ద తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో చేరటంతో, అక్కడ హడావుడి వాతావరణం నెలకొంది. అధికారులకు కూడా అర్హత నిబంధనలపై పూర్తి అవగాహన లేకపోవటం వల్ల తల్లిదండ్రులకు సరిగ్గా సమాధానాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొంది.ఒకవైపు డబ్బులు జమై తాము అర్హులమని తెలుసుకున్న తల్లుల ముఖాల్లో ఆనందం మెరిసిపోతుండగా, మరోవైపు డబ్బులు రాక నిరాశకు గురైన తల్లులు చింతలో మునిగిపోయిన దృశ్యాలు గ్రామ సచివాలయాల వద్ద కనిపిస్తున్నాయి.ప్రభుత్వం ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలంటే, స్పష్టమైన మార్గదర్శకాలు, వేగవంతమైన ఫిర్యాదు పరిష్కార వ్యవస్థ, పునః పరిశీలనకు అవకాశం కల్పించే విధానం త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# మహిళలు నా ఇంటి ఆడపడుచులు అన్న కూటమి ప్రభుత్వం

- సభ్యసమాజం సిగ్గుపడేలా కుప్పంలో మహిళపై దాష్టీకం
- బాధిత మహిళలను పరామర్శించే తీరిక ప్రభుత్వానికి లేదు
- మహిళల మీద చెయ్యేస్తే తాట తీస్తానని
- డిప్యూటీ సీ.ఎం పవన్ కళ్యాణ్ మాటలు మైకుల ముందే తప్ప ఆచరణ శూన్యం !
- మండిపడ్డ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి
- మహిళను చెట్టుకు కట్టేసి కొట్టిన టీడీపీ కార్యకర్తలను కఠినంగా శిక్షించాలి
- ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ఆగ్రహం



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,విశాఖపట్నం, జూన్ 17 :**ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తు న్న కుప్పం నియోజకవర్గంలో ఒక మహిళను చెట్టుకు కట్టేసి, హింసించడం సభ్య సమాజం సిగ్గుపడే ఘటన అని వైయస్ఆర్సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యా ణి మండిపడ్డారు. విశాఖపట్నం నగర పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు కనీస రక్షణ కూడా లేదనేందుకు ఈ ఘటనే నిదర్శనమని అన్నారు. ఈ సంఘటనలో బాధితురాలిని పరామర్శించే తీరిక కూడా ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించా రు. ఇటువంటి దారుణానికి పాల్పడిన తెలుగు దేశం పార్టీ కార్యకర్తను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇంకా ఆమె ఎమన్నారంటే

కుప్పం మండలం నారాయణపురం గ్రామంలో శిరీష అనే మహిళకు జరిగిన అన్యాయం మీద వైయస్సార్సీపీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తోంది. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తోంది. తప్పు చేసిన టీడీపీ కార్యకర్తలను తక్షణం అరెస్ట్ చేసి కఠినం గా శిక్షించాలి. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి. అప్పు తీర్చలేదనే కారణంతో మహిళను చెట్టుకు కట్టేసి కొట్టడం దారుణమైతే, సాక్షాత్తూ ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం కుప్పంలో జరగడం దౌర్భాగ్యం. మహిళను అవమానించేలా ఇంత ఘోరమైన సంఘటన జరిగితే హెూంమంత్రి అనిత వీడియో కాల్ లో పరామర్శించి చేతులు కడిగేసుకుంది. రాష్ట్రంలో మహిళల మీద వరుస అఘాయిత్యా లు, దాడులు జరుగుతుంటే ఈ ప్రభుత్వం చోద్యం చూస్తూ కూర్చుంది. మహిళ అయ్యుండీ హెూంమంత్రి కనీస బాధ్యతగా నడుచుకోవడం లేదు. మహిళను నేరుగా వెళ్లి పరామర్శించి ప్రభుత్వం అండగా ఉంటుందని, నిందితులను కఠినంగా శిక్షిస్తామని ధైర్యం చెప్పి రాకుండా వీడియో కాల్తో సరిపెట్టేసింది.అసమర్థ పాలన లో చెలరేగిపోతున్న దుండగులు,ఆడబిడ్డ మీద ఎవరు చేయి వేసినా అదే వారికి ఆఖరి రోజు అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు చెబుతూనే ఉన్నారు. నేరాలు జరుగుతూనే ఉన్నాయి. ప్రభుత్వం చూసీచూడనట్టు వదిలే స్తూనే ఉంది. ముఖ్యమంత్రి సొంత నియోజక వర్గం కుప్పంలోనే టీడీపీ కార్యకర్త సమాజం సిగ్గుపడే విధంగా ఇంత హేయంగా దాడి చేస్తే ముఖ్యమంత్రి ఏం చర్యలు తీసుకున్నట్టు? ఇకనైనా మహిళలపై నేరాలు ఆగుతాయో లేదో చెప్పాలి. మహిళల మీద చెయ్యేస్తే తాట తీస్తా నని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మైకుల ముందు చెబుతారు. కానీ వరుస దాడులు జరుగుతున్నా ఆయన ఏ ఒక్కరికీ తాట తీసింది లేదు. ఈ దారుణాలను సాక్షి మీడియా బయట కు తీసుకొస్తుంటే ఓర్వలేక సాక్షి మీడియా మీద అక్రమ కేసులు పెట్టారు. టీడీపీ నాయకులతో సాక్షి కార్యాలయాల మీద దాడులు చేయించా రు. ఎన్ని తప్పుడు పనులు చేసినా నిందితులు మాకేం కాదనే భరోసాతో బతుకుతున్నారు. పొలిటికల్ గవర్నెన్స్ అమలు చేస్తానని సాక్షా త్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యల ఫలితమే మహిళల మీద జరుగుతున్న ఈ దాడులకు కారణం. కూటమి ప్రభుత్వం వచ్చాక మహిళలపై గంటకు మూడు అత్యాచారాలు, దాడులు జరుగుతున్నాయని ప్రభుత్వమే మండలిలో సమాధానం చెప్పింది. చంద్రబాబు అసమర్థ పాలనలో దుండగులు చెలరేగిపోతున్నారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి ఇప్పటికైనా మహిళల రక్షణ పై సీఎం చంద్రబాబు సమీక్షలు నిర్వహిం చాలి. పోలీసులను ప్రతిపక్ష నాయకుల మీద కక్షసాధింపులకు, అక్రమ అరెస్టులకు వాడుకో కుండా శాంతిభద్రతల పరిరక్షణకు వినియోగిం చాలి. కూటమి ప్రభుత్వం వచ్చాక అత్యాచారా లు, దాడులకు గురైన మహిళల కుటుంబాలను ప్రభుత్వం తక్షణం ఆర్థికంగా ఆదుకోవాలి. ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్ర మహిళలతో కలిసి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం.





# ఎంపీపీ బోయిన కుమారి ఆధ్వర్యంలో సబ్సిడీ విత్తనాలు పంపిణీ

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్ జూన్ 17:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం మొండిగడ్డ,జర్రెల పంచాయతీలలో రైతు సేవా కేంద్రాల వద్ద స్థానిక సర్పంచులు అడపా ప్రియాంక, వీరోజీ నాగరాజు ఆధ్వర్యంలో ఎంపీపీ బోయిన కుమారి 90 శాతం సబ్సిడీ ద్వారా రైతులకు పంపిణీ చేసే వారి విత్తనాలను పంపిణీ చేశారు. రైతులు సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మొండిగడ్డ రైతు సేవా కేంద్రంలో వార్డు సభ్యులు జర్త బాలన్న, కూటమి నాయకులు, అగ్రికల్చర్ అసిస్టెంట్ జయ నాగదేవి రైతులు పాల్గొన్నారు. జర్రేలా రైతు సేవా కేంద్రంలో ఎంపీటీసీ అడపా లోవాకుమారి, కూటమి నాయకులు వార్డు సభ్యులు పోత్తూరు విష్ణుమూర్తి, పెస కమిటీ ఉపాధ్యక్షులు రీమల బుజ్జిబాబు, చిక్కుడు అశోక్, వైసీపీ నాయకులు విష్ణుమూర్తి చిన్నబ్బాయి,సతీష్, స్వామినాథం, అగ్రికల్చర్ అసిస్టెంట్ శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు, విద్యార్థుల తరలింపు, పార్కింగు, ట్రాఫిక్, పారిశుధ్యం పై సమీక్షా






- అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం,జూన్ 17 :** అధికారులు సమన్వయంతో పనిచేసి అంతర్జా తీయ యోగా దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించాలని వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు పేర్కొన్నారు. మంగళవారం ఎ.యు. కన్వన్షన్ సెంటరులో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ కేంద్రంలో యోగాంధ్ర విధుల ప్రత్యేక అధికారులు, పోలీ సు, వివిధ శాఖల అధికారులతో బస్సులు ఏర్పాటు, ప్రజలు, విద్యార్థుల తరలింపు, పార్కింగు, ట్రాఫిక్, పారిశుధ్యం తదితర ఏర్పా ట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ స మీక్షా సమావేశంలో వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు మాట్లాడుతూ కార్యక్రమానికి విచ్చేసే ప్రజలు, విద్యార్థులను జాగ్రత్తగా తీసుకువచ్చుట, ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా కేటాయించిన స్థలాలకు చేర్చుట, తిరిగి క్షేమంగా వారి గమ్యస్థానాలకు చేర్చుట లక్ష్యంగా పెట్టుకొని అధికారులు సమన్వయం తో పనిచేయాలని తెలిపారు. విజయనగరం, శ్రీకాకుళం, పాడేరు, అనకాపల్లి జిల్లాల నుండి వచ్చే ప్రజలను వారికి కేటాయించిన బ్లాకులకు నేరుగా తరలించాలన్నారు. వారికి కేటాయించి న బ్లాకులకు సంబంధించిన సమాచారం, పార్కింగు వివరాలను సంబంధిత సిబ్బందికి ముందుగానే తెలియజేయాలన్నారు. పార్కింగు ప్రదేశాలలో మైక్, లైటింగు ఏర్పాటు చేయాలని, రెవెన్యూ, పోలీసు, ఆర్.టి.సి., రవాణా శాఖ సిబ్బందిని నియమించాలన్నారు. ప్రతి బస్సుపై సంబంధిత సచివాలయం వివరాలను తెలియ జేస్తూ బ్యానరు ఏర్పాటు చేయాలని తెలిపారు. యోగా చేసే ప్రతి కంపార్టుమెంటుకు టాయిలె ట్స్ ఏర్పాటు చేయాలన్నారు. యోగా నిర్వహిం చే ప్రదేశాలకు దగ్గరలో గల పబ్లిక్ టాయిలెట్స్, వివిధ హోటల్, రెస్టారెంట్స్ చెందిన టాయిలెట్స్ ప్రజలు వినియోగించుకొనుటకు అవకాశం కల్పించాలన్నారు.
కార్యక్రమం నిర్వహణలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా డ్రైవర్లు అప్రమత్తతగా ఉండాలని, జాగ్రత్తగా వాహనాలు నడిపి ప్రజలను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చాలన్నారు. వాహనాల రాకపోకల పర్యవేక్షణ, వాహనాల మెయింటె నెన్స్ కు సంబంధించి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలని సూచించారు. తాగునీరు సరఫరా చేయాలని, టాయిలెట్స్, పారిశుధ్యం సక్రమంగా నిర్వహించాలని చెప్పారు.

## "యోగాంధ్ర సరే నిరుద్యోగాంధ్ర సంగతి ఏంటి"

- యోగాసనాలు కాదు ఉద్యోగాలు ఇవ్వండి
- డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆసనాలతో యువత నిరసన




**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జూన్ 17 :**డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో యువత యోగాస నాలు వేస్తూ మంగళవారం వినూత్న రీతిలో నిరసన తెలిపారు. యోగా పేరిట ప్రభుత్వం మోడీ దగ్గర మెప్పు కోసం, గిన్నిస్ బుక్ రికార్డుల కోసం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తూ యువతను పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు యు ఎస్ ఎన్ రాజు మాట్లాడుతూ ఉద్యోగాలు లేక యువత నిరుద్యోగంతో బాధపడుతున్నారని అన్నారు. కొన్ని సంస్థలు చేసిన సర్వేలో సైతం కోట్లాదిమంది నిరుద్యోగు లుగా ఉన్నారని చెప్పారు. ఎన్నికల ముందు ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు అని చెప్పి ఇప్పుడు ప్రభుత్వంలోకి వచ్చి ఎంతమందికి మోడీ ఉద్యోగాలు ఇచ్చారో లెక్క చెప్పాలని ప్రశ్నించారు. "యోగాంధ్ర సరే నిరుద్యోగాంధ్ర సంగతి ఏంటి" అని అడిగారు. ప్రశ్నించడమే తన పని అన్న పవన్ కళ్యాణ్ యువత ఉద్యోగాల కోసం పట్టించుకోకుండా ఉన్నారని విమర్శించారు. నిరుద్యోగం వలన అభివృద్ధి కొంటుపడే ప్రమాదం ఉందన్నారు.
ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షు లు సనపల శ్రావణ్ నాయకులు సంతోష్, చిన్న, సాధు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## దర్తి ఆబ్ జన్ భగీదారి పథకం గ్రామసభ నిర్వహణ.






**హుకుంపేట పెన్ పవర్ జూన్17** దర్తి ఆబ్ జన్ భగీదారి అభయం కార్యక్రమం కింద హుకుంపేట గ్రామ పంచాయతీ హుకుంపేట గ్రామం లో సర్పంచ్ సమిడ వెంకట పూర్ణిమ ఆధ్వర్యంలో విజయవంతం గా జరిగింది. ఈ సందర్బంగా సర్పంచ్ పూర్ణిమ మాట్లాడుతూ ప్రధాన మంత్రి జన్మన్ పథకం ద్వారా అందెటువంటి పి.వి.టి.జి కులస్తులు కు ఆర్థిక.సామర్థ్యంగా అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు ను కోరారు. అలాగే ఈ పథకం ద్వారా పి.వి.టి.జి. గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పనా కోసం అధికారులు చొరవ చూపాలి అని ఆమె అన్నారు గిరిజన లు అందరికి ఆధార్ కార్డు, రేషన్ కార్డు, జాబ్ కార్డు వంటి గుర్తింపు పత్రాలు అందించేలా కృషి చేయాలని సూచించారు. ఈ గ్రామ సభ ద్వారా అందరికీ అందే సంక్షేమ పథకాలు పై అవగాహన కల్పించడం అలాగే ప్రతి పథకం ఫలాలను వారికి అందించడంలో ఇది ఒక సువర్ణ అవకాశమని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రమ దేవి, ఈవోపీఆర్డి. పరమేష్,సెక్రటరీ సత్యనారాయణ, సిడిపిఓ సువర్ణ, ఏపీఎం అప్పయమ్మ హౌసింగ్ ఏఈ సచివాలయం సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, పేసా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జ్వర బాధితులు కచ్చితంగా రక్త పరీక్షలు చేయించుకోవాలి

- మలేరియా నిర్ధారణ జరిగితే క్రమంగా మందులు వాడాలి
- దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే హిమబిందు




**గూడెం కొత్త వీధి, పెన్ పవర్, జూన్ 17:**గిరిజన గ్రామాల్లో జ్వర బాధితులు కచ్చితంగా రక్త పరీక్షలు చేయించుకోవాలని ధారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే హిమబిందు అన్నారు. మంగళవారం మాదిగమల్లు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 97 మందికి సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఐదుగురు జ్వర బాధితులకు రక్త పరీక్షను నిర్వహించి మందులను పంపిణీ చేశారు. జ్వరం బాధితుల్లో మలేరియా నిర్ధారణ కాలేదు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, గిరిజన ప్రాంతంలో అపెడమిక్ సీజన్ ప్రారంభం కావడం వల్ల గ్రామాల్లో జ్వరాలు, అతిసారా వ్యాధులు ప్రభలే అవకాశం ఉంది అన్నారు.గిరిజనులకు వ్యాధి సోకిన వెంటనే ఆసుపత్రికి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. జ్వరాలపై నిర్లక్ష్యం చేయరాదని ఆమె సూచించారు. జ్వర బాధితులు రక్త పరీక్ష చేయించుకోవడం వల్ల సకాలంలో వ్యాధిని గుర్తించవచ్చునని ఆమె తెలిపారు. ప్రస్తుతం గిరిజన గ్రామాల్లో దోమల మందు పిచికారి జరుగుతుందని, ప్రతి గిరిజన కుటుంబం గృహంలో ఏసీఎం ఐదు శాతం మందుని పిచికారి చేసుకోవాలన్నారు. దోమల మందు రంగు, వాసన ఉండదని, కేవలం దోమలపైనే మాత్రమే ప్రభావం చూపుతుందని ఆమె తెలిపారు. గ్రామాల్లో గృహాలు, వీధులు పరిశు భ్రంగా ఉంచుకోవాలని ఆమె తెలిపారు. ఆదివాసీలు పసర మందులు, నాటు వైద్యానికి దూరంగా ఉండాలని తెలిపారు. గర్భిణీలు తరచూ వైద్య పరీక్షలు చేయించుకొని ఆసుపత్రిలోనే ప్రసవం పొందాలి అన్నారు. శిశువుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి.లోవ కుమారి, ఏఎన్ఎమ్ సీతమ్మ పాల్గొన్నారు.

## 150 మంది వైసిపి నాయకులు జనసేనపార్టీ లో చేరిక



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 17 :**విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే మరియు జనసేన పార్టీ నగర అధ్యక్షులు అయిన లివంశీ కృష్ణ శ్రీనివాస్ సమక్షంలో 36 వార్డ్ కార్పొరేటర్ మాసిపోగు మేరిజొన్స్, మాసిపోగు రాజు గారి ఆధ్వర్యంలో 36వ వార్డ్ కు చెందిన వైఎస్ఆర్సి పి జిల్లా ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ కుందేటి సుధాకర్, శ్రీ విగ్నేశ్వర స్వామీ టెంపుల్ చైర్మన్ కె.వి. నరసింగరావు,వార్డ్ బిసి సెల్ ప్రెసిడెంట్ చల్లపల్లి కుంచెయ్య, సత్యనారాయణ స్వామీ ట్రస్ట్ బోర్డు మెంబెర్ రమణి, వార్డ్ సచివాలయ కన్వీనర్ జగన్మోహనరావు, వద్దాది విజయలక్ష్మి, సవరపు రాజు, కొల్లి చిన్న, వంగళపూడి శ్రీనివా సరావు, కేబుల్ కుమార్, అప్పారావు, అప్పల రాజు, శైల భాను, కనకమహాలక్ష్మి, దేవి, శ్యామ ల,అలాగే 36 వార్డ్ %ఎంతీఎజూ% బూత్ ప్రెసిడెంట్స్, బూత్ కన్వీనర్స్ మొదలగువారు సుమారు 150 మంది సీతంపేటలో గల జనసేనపార్టీ నగర కార్యాలయం నందు జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు,ఈ సందర్బంగా కార్పొరేటర్ మేరి జోన్స్ మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ చేసే అభివృద్ధి పనులకు, సేవ కార్యక్రమాలకు, ప్రజలనుండి స్వచ్చందంగా ఈ జనసేనపార్టీ లో జాయిన్ అయ్యారన్నారు,
అనంతరం ఎమ్మెల్యే వంశీ కృష్ణ మాట్లాడుతూ పార్టీలో జాయిన్ అయినవారందరికి ధన్యవా దములు తెలియచేసారు, భవిష్యత్తు లో దక్షిణ నియోజకవర్గం లో మరిన్ని అభివృద్ధి పనులు, సేవ కార్యక్రమాలకు చెప్పడతాము అని అన్నా రు, భవిష్యత్తు లో సౌత్ నియోజకవర్గాన్ని మో డల్ నియోజకవర్గం గా తీర్చిదిద్దుతానన్నారు,
ఈ కార్యక్రమం లో 36 వ వార్డ్ జనసేన అధ్యక్షు లు పడమటి శ్రీనివాస్, జనసేన నాయకులు కోన నవీన్ కుమార్, పరశురామ్, శ్రీధర్, పరమే ష్, రాజ్ కుమార్, వీరయ్య మరియు జనసైనికు లు, వీరామహిళలు పాల్గొన్నారు.




## ఆరోగ్య విశాఖ ఆవిర్భావమే లక్ష్యంగా యో గాంధ్ర



నగర మేయర్ పీలా శ్రీనివాసరావు .

**విశాఖ దక్షిణం,పెన్ పవర్ జూన్ 17 :** ఆరోగ్య విశాఖ ఆవిర్భావమే లక్ష్యంగా యో గాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు అన్నారు. మంగళ వారం ఆయన ముఖ్య అతిథిగా జీవీఎంసీ జోన్-3 పరిధి ఎంవిపి కాలనీలోని ఎస్3 స్పోర్ట్స్ ఎరీనా లో జీవీఎంసీ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగ కార్యక్రమానికి జీవీఎంసీ డిప్యూటీ మేయ ర్ దల్లి గోవిందరాజు, మాజీ శాసనమం డలి సభ్యులు పివిఎన్ మాధవ్ ,జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి తో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నగర మేయ ర్ మాట్లాడుతూ యోగాంధ్ర ధ్యేయంగా కూటమి ప్రభుత్వం రాష్ట్రమంతటా యోగాంధ్ర కార్యక్ర మాలను నెలరోజులనుండి నిర్వహిస్తుంద ని ,ఆరోగ్య విశాఖే లక్ష్యంగా విశాఖ నగరంలో నిత్యం యోగాభ్యాస కార్యక్రమాలు జరుగుచు న్న నేపథ్యంలో జీవీఎంసీ యంత్రాంగం యోగ కార్యక్రమాలు నిర్వహించడం అందరికీ స్ఫూర్తి దాయకమని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు అన్నారు .యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునని, ప్రతి ఒక్కరూ నిత్యం యోగాసనాలు యోగా చార్యుల పర్యవేక్షణలో సాధన చేయాల న్నారు. భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ యోగా ను ప్రపంచ దేశాలకు పరిచయం చేసి పది సంవత్సరాలు పూర్తయి 11వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా జూన్ 21న విశాఖ వేదికగా 5 లక్షల మంది భాగస్వామ్యం తో ప్రపంచ స్థాయి రికార్డును విశాఖ నగరం దక్కించుకోనున్నదన్నారు. విశాఖ కీర్తిని ప్రపం చానికే తెలిసేలా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వం లోని కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లో రెండు కోట్ల మంది ప్రజలు యోగ క్రియల్లో పాల్గొనేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందన్నారు. విశాఖ నగర కార్పొరేటర్లు, జీవీఎంసీ అధికారులు, ఉద్యోగు లు యోగ కార్యక్రమాలు నిర్వహిస్తూ విశాఖ నగర ప్రజలను పెద్ద ఎత్తున పాల్గొనేలా స్ఫూర్తి నిస్తున్నారన్నారు. ప్రతి ఒకరు తమ పిల్లలను విద్యార్థి దశ నుంచే యోగ సాధన చేసేలా కృషి చేయాలని మేయర్ పేర్కొన్నారు.
అనంతరం డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగ కార్యక్రమాలు విశాఖలో నిర్వహించడం విశాఖ ప్రజలకే గర్వకారణమని భారత ప్రధాని సహకారంతో కూటమి ప్రభుత్వం విశాఖ వేదికగా జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటున్నందున రాష్ట్రంలోనే రెండు కోట్ల జనాభాతో పాటు విశాఖ నగరంలో ఐదు లక్షల మంది ప్రజలు ఈ యోగా కార్యక్రమాల్లో నేరుగా పాల్గొంటున్నందు కు ఎంతోఆనందదాయకమన్నారు.ప్రజలందరూ ఈ యోగాను నిత్య క్రియగా భావించి ప్రతిరోజు యోగ సాధన చేయాలని తెలిపారు.తదుపరి మాజీ శాసనమండలి సభ్యులు పి.వి.ఎన్ మాధవ్ మాట్లాడుతూ విశాఖ వేదికగా జూన్ 21న నిర్వహిస్తున్న యోగ కార్యక్రమం ద్వారా విశాఖ ప్రపంచ కీర్తిని చాటి చెప్పే సదావకాశం మనకు దక్కడం గర్వకారణమని పేర్కొన్నారు. యోగాచార్యులు ఈ కార్యక్రమానికి హాజరైన కార్పొరేటర్లు, జీవీఎంసీ అధికారులు ఉద్యోగులు అందరితో యోగ క్రియలను చేయించిన అనంత రం శాసనమండలి సభ్యులు అందరితో యోగా సంకల్ప ప్రతిజ్ఞ చేయించారు.
ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పి.ఉషాశ్రీ , గొల గాని వీరారావు, బిపిన్ కుమార్ జైన్ జీవీఎం సీ కార్యదర్శి బి.వి రమణ, జోనల్ కమిషనర్లు కె.శివప్రసాద్, రాము, ఇప్పి నాయుడు, కనకమ హాలక్ష్మి, మల్లయ్య నాయుడు, హేమావతి, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు సి డి) డి.లక్ష్మి, డిపిఓలు ఏపీడి లు, జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## యోగా శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని పెంచుతుంది

- అంతర్జాతీయ దినోత్సవం ముందు డివిజన్‌లో యోగా సెషన్లను నిర్వహిస్తుంది



**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,విశాఖపట్నం, జూన్17 :**
వాల్టెయిర్ డివిజన్ యోగా 2025 యొక్క అంతర్జాతీయ దినోత్సవం ముందు డివిజన్‌లో యోగా సెషన్లను నిర్వహిస్తుంది ఈస్ట్ కోస్ట్ రైల్వే యొక్క వాల్టెయిర్ డివిజన్, యోగా 2025 యొక్క అంతర్జాతీయ దినోత్సవం, రైల్వే ఉద్యో గులు మరియు వారి కుటుంబ సభ్యులలో శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని ప్రోత్స హించడానికి డివిజన్ ద్వారా రైల్వే స్టేషన్లలో యోగా సెషన్లను నిర్వహిస్తుంది. వాల్టెయిర్ డివిజన్ యోగా యొక్క సంఘటనల శ్రేణిగా జూన్ 16 నుండి జూన్ 19 వరకు మరి యు జూన్ 21 న ప్రధాన రైల్వే స్టేషన్లలో విశాఖప ట్నం, విజియానగరం, విజియానగరం, శ్రీకాకు ళం, అరాకు, రాయగడ, వారి కుటుంబ సభ్యులు, క్రైస్తవంగా పాల్గొనడం ద్వారా, శ్రీకాకుళం, అరాకు, రాయగడ, జగ్‌డాల్పూర్ నేవీ సిబ్బంది మొదలైనవి.యోగా శిబిరంలో, అనుభవజ్ఞులైన యోగా బోధకులు వివిధ రకాల యోగా ఆసనాలు, ప్రాణయం మరియు ధ్యాన పద్ధతులను బోధిస్తున్నారు. డివిజనల్ రైల్వే మేనేజర్ శ్రీ లలిత్ బోహ్రా మార్గదర్శకత్వంలో, డివిజన్ యొక్క నామినేటెడ్ స్టేషన్లలో రైల్వే అధికారులు మరియు సిబ్బంది ఉత్సాహంగా మంచి సంఖ్యలో పాల్గొంటున్నారు. జూన్ 21, 2025 న, అంతర్జాతీయ యోగా రోజున, వాల్టె యిర్ డివిజన్ వాల్టెయిర్ రైల్వే క్రికెట్ స్టేడి యంలో యోగా సెషన్ నిర్వహిస్తుంది.
ఈ సందర్భంగా డాక్టర్ లైట్ బోహ్రా మాట్లాడు తూ, రోజువారీ అలవాటులో భాగంగా యోగా ను చైల్డ్ హుడ్ నుండి ప్రేరేపించాలని మరియు ఆరోగ్యకరమైన అభ్యాసాన్ని అనుసరించడానికి పౌరుగువారిలో అవగాహన కల్పించాలని అన్నారు. కండరాల వశ్యత, మానసిక బలం, శరీర సమతుల్యత మరియు ఆందోళన మరి యు ఒత్తిడిని తగ్గించడం ద్వారా యోగా శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని పెంచుతుందని ఆయన అన్నారు. ఇది రోగనిరోధక శక్తిని పెంచు తుంది మరియు శక్తి స్థాయిలు మరియు సాను కూల వైఖరిని పెంచడం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

## ఎమ్మెల్యే ను.కలిసిన జిల్లా మహిళా సమాఖ్య సభ్యులు.



**గుమ్మలక్ష్మీపురం జూన్ 17. పెన్ పవర్.** మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి ని మంగళవారం నాడు మన్యం జిల్లా మహిళా సమాఖ్య సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. మహిళా సంఘాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యే ను కోరారు.ఆమె సానుకూలంగా స్పందించి మహిళల అభివృద్ధికి ఎల్లప్పుడూ తన వంతు సహాయం ఉంటుందని ఈ సందర్భంగా ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సమాఖ్య ప్రెసిడెంట్ కె.లలితకుమారి, సెక్రెటరీ సుబ్బలక్ష్మి, ట్రెజరర్ పి.రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకున్న పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు




**గోపాలపట్నం, పెన్ పవర్, జూన్ 17 :** జీవీఎంసీ 92వ వార్డు, గోపాలపట్నం, ఇంద్రానగర్లో వెలిసిన శ్రీ మోదకొండమ్మ అమ్మవారి పండుగ సందర్భంగా ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పెతకం శెట్టి గణబాబు ఆలయాన్ని దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షునిగా జీలకర్ర నాగేంద్ర




**గాజువాక పెన్ పవర్ జూన్ 17:**వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార విభాగం జిల్లా అధ్యక్షునిగా జీలకర్ర నాగేంద్ర నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. తనపై నమ్మకంతో ప్రచార విభాగం జిల్లా అధ్యక్షునిగా నియమించిన మాజీ ముఖ్యమంత్రి, పార్టీ జాతీయ అధ్యక్షులు6 వైయస్ జగన్మోహన్ రెడ్డి, శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ, రీజినల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు, జిల్లా అధ్యక్షులు కెకె రాజు, శాసనమండలి సభ్యురాలు వరుదు కళ్యాణి, మాజీ శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.
జీలకర్ర నాగేంద్ర 2007 నుండి 2010 వరకు ఎన్.ఎస్.యూ.ఐ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పని చేశారు, ఆ సమయంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని విశాఖలో పాదయాత్ర చేశారు. 2009లో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి మరణాంతరం ఎన్.ఎస్.యూ.ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా చేసి వైయస్ జగన్మోహన్ రెడ్డితో పయనించారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం తరువాత వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షునిగా, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శిగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 2014, 2019, 2024 ఎన్నికల్లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషిచేశారు.

## నేత్రపర్వంగా శ్రీ స్వామివారి గరుడసేవ



**సింహాచలం, పెన్ పవర్, జూన్ 17 :** శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామివారి గరుడసేవ నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని మండపంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో కార్యక్రమానికి కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

# అంగరంగ వైభవముగా స్వామివారి నిత్య కల్యాణం




**సింహాచలం, పెన్ పవర్, జూన్ 17 :** ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

# యోగాసనాల సాధన చేస్తున్న దేవాలయ సిబ్బంది, వేద విద్యార్థులు





**సింహాచలం, పెన్ పవర్, జూన్ 17 :** శ్రీ వరహాలక్ష్మీ నరసింహస్వామివారి దేవస్థానం, సింహాచలంలో ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం, మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో సాగర తీరాన దాదాపు 5 లక్షల మందితో యోగా మహోత్సవాన్ని విశాఖ వేదికగా నిర్వహించబోనున్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ సన్నాహాలలో భాగంగా మంగళవారం సింహాచలం, దేవస్థానం అనుబంధ సంస్థలైన విద్యాలయాల వేద విద్యార్థులతో కలిసి దేవస్థానం ఉద్యోగులు, అధికారులు యోగా సాధన నిర్వహించారు. దేవస్థానం పరిపాలన భవనంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అనుభవజ్ఞులైన శిక్షకుల నేతృత్వంలో ధ్యాన పద్ధతులతో ప్రాణాయామం, తదితర యోగాసనాలు వేశారు. యోగా వలన కలిగే ప్రయోజనాలపై ప్రజల్లో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా అధికారులతో కలిసి సుమారు 500 మందితో బుధవారం కొండపైన గాలి గోపురం ఎదురుగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈవో వెంద్ర త్రినాధరావు తెలిపారు.

## పరదేశమ్మ అమ్మవారిని దర్శించుకున్న డికే ఫౌండేషన్ చైర్మన్ దొడ్డి కిరణ్



**గోపాలపట్నం, పెన్ పవర్, జూన్ 17 :** పశ్చిమ నియోజకవర్గం, జీవీఎంసీ 89 వ వార్డు, చంద్రనగర్ గ్రామదేవత పరదేశి అమ్మవారు పండగ సందర్భంగా డికే ఫౌండేషన్ చైర్మన్ మరియు విశాఖ జిల్లా వై. ఎస్.ఆర్.సీ.పి వైఎస్సీపీ స్టేట్ యువజన విభాగ జనరల్ సెక్రటరీ, అద్యక్షులు దొడ్డి కిరణ్ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పరదేశమ్మవారిని ఆశీస్సులు అందరికి ఉండాలని కోరుకున్నారు . ఈ కార్యక్రమాలో పలుగునా యానపు వెంకట్రం, కాండ్రేగుల త్రినాథ్, అప్పారావు, శంకర్రావు, పి.విజయ్ ఆటో ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## మోదకొండమ్మని దర్శించుకున్న బెహరా భాస్కరరావు




**గోపాలపట్నం, పెన్ పవర్, జూన్ 17 :** జీవీఎంసీ 92వ వార్డు, ఇందిరానగర్ లో శ్రీ మోదకొండమ్మ అమ్మవారి పండుగ మహోత్సవము సందర్భంగా బెహరా భాస్కర రావు అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జయశంకర్, సెక్రెటరీ కుమార్, కడిమి రామకృష్ణ, మార్కండేయ రాజశేఖర్, తులసిరావు, నూకరాజు, అరుణ్ కుమార్, రెడ్డి నాయుడు, సాయి, దాసరి శ్రీను, లతీఫ్, సూరి, ప్రకాష్, త్రినాధ్, హరీష్, చక్రి జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు పాలన మోసం.. జగన్ పాలన నమ్మకం: అరకు వైఎస్సార్సీపీ నేతల ఆరోపణలు



**హుకుంపేట, పెన్ పవర్ జూన్ 17:**"వైయస్ జగన్ అంటే నమ్మకం, చంద్రబాబు అంటే మోసం" అనే పేరుతో రూపొందించిన పుస్తకాన్ని హుకుంపేట మండల కేంద్రంలో వైఎస్సార్సీపీ నేతలు ఆవిష్కరించారు. అరకు నియోజకవర్గంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఈ కార్యక్రమం మంగళవారం నిర్వహించగా, నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.
ఈ సందర్భంగా హుకుంపేట మండల వైఎస్సార్సీపీ నేతలు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రజలకు మోసం జరిగిన దుఃఖదినంగా భావిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు, లోకేష్‌లు రెడ్‌బుక్ పాలన పేరుతో రాష్ట్రాన్ని చీకటి గుహలోకి నెట్టారని విమర్శించారు.
"సుపరిపాలన కాదు... సూపర్ సిక్స్ పేరుతో నవరత్నాలను పునాదులు లేకుండా తొలగించారు. జగన్ పాలనలో ప్రజలకు నమ్మకమే లభించింది. అమ్మఒడి వంటి ప్రజా సంక్షేమ పథకాలతో సామాన్యుల భవిష్యత్తు పరిరక్షించబడ్డది. కానీ అదే పథకాలను కులపక్ష పాలకులు నిర్లక్ష్యం చేశారు" అని మండిపడ్డారు.
ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా వైఎస్సార్సీపీ జనరల్ సెక్రటరీ గండేరు చిన్నసత్యం, అరకు నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు, హుకుంపేట సర్పంచ్ సమిడ వెంకటపూర్ణిమ, సుకూరు సర్పంచ్ దసాని సత్యవతి, కొంతిలి సర్పంచ్ రేగం రమేష్, మొట్టుజోరు సర్పంచ్ సిదరి సాంబ, సంతరి సర్పంచ్ పాడి అప్పలనాయుడు, తడిగిరి ఎంపీటీసీ భీమలింగేష్, మాజీ సర్పంచ్ బొంజుబాబు, ఉపాధ్యక్షులు వెంకటరావు, కిల్లో రామకృష్ణ, నాయకులు సాలమాన్, జంబు వెంకటేష్, కర్రన్న ఎగ్జిక్యూటివ్ వండలి నాగేష్, శివాజీ, గడ్డంగి సూరిబాబు, రాజారావు తదితరులు పాల్గొన్నారు.
ప్రజల కోసం జగన్ మోహన్ రెడ్డి చేసిన సేవలను గుర్తు చేస్తూ... మళ్లీ ఆయనను అధికారంలోకి తీసుకురావాలన్న సంకల్పాన్ని ఈ సందర్భంగా నేతలు పునరుద్ఘాటించారు.

## పర్యావరణ పరిర క్షణ అవగాహన ర్యాలీ




**ములగాడ, పెన్ పవర్, జూన్ 17 :**పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక మల్కాపురంలోని సెయింట్ జోసెఫ్స్ హైస్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన పర్యావరణ పరిర క్షణ అవగాహన ర్యాలీలో ఆమె ముఖ్య వక్తగా ప్రసంగిస్తూ – జనాభా, విద్యుత్ వినియోగం, ప్లాస్టిక్ వినియోగం పెరగడం వల్ల, అపార్ట్మెంట్లు నిర్మించడం వల్ల,పారిశ్రామికీకరణ వల్ల పర్యా వరణం తీవ్రంగా దెబ్బతింటోందని అన్నారు. పర్యావరణాన్ని కాపాడడానికి ప్రతి ఒక్కరూ మొక్కలను విరివిగా పెంచాలని, ప్రజారవాణా వ్యవస్థను ఉపయోగించాలని, ప్లాస్టిక్ వాడ కాన్ని కనీస స్థాయికి తగ్గించాలని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ అని చెరియన్ సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ– సహజ వనరులను కాపాడాలని, బాధ్యతా యుతంగా వ్యవహరించాలని అన్నారు. ర్యాలీ మల్కాపురంలోని సెయింట్ జోసెఫ్స్ స్కూల్ నుండి జవహర్ నగర్ , ఉడా కాలనీల మీదుగా కోరమండల్ గేటు వద్ద గల పార్కుకు చేరు కుంది. దారి పొడవునా విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై నినాదాలు ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు , విద్యార్థులు జాతీయ సేవా పథక కార్యకర్తలు, స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.
ఈ ర్యాలీలో భాగంగా విద్యార్థులు సెయింట్ జోసెఫ్ స్కూల్ ప్రాంగణంలో మరియు సెయింట్ ఆన్స్ కాలేజీ ప్రాంగణంలోమొక్కలను నాటారు.ల

## జన్మదినాన్ని పురస్కరించుకొని రోగులకు, చిన్నపిల్లలకు పండ్లు, రొట్టెలు పంపిణీ

- జనసేన నాయకులు గొర్లె వీర వెంకట్






**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 17:**అరకు పార్లమెంట్ జనసేన పార్టీ ఎగ్జిక్యూటివ్ నెంబర్, కోర్ కమిటీ సభ్యులు గొర్లే వీర వెంకట్ జన్మదినాన్ని పురస్కరించుకొని, మండల కేంద్రంలో వీర వెంకట్ గూడెం కొత్త వీధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద సామాజిక సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు మరియు చిన్న పిల్లలకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వీర వెంకట్ కుటుంబ సభ్యులు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ముక్కలి రమేష్, జనసేన పార్టీ మండల అధ్యక్షులు కొయ్యం బాలరాజు, జీకే వీధి పంచాయతీ జనసేన పార్టీ అధ్యక్షులు గడుతూరి పరమేష్, జనసేన సోషల్ మీడియా అధ్యక్షులు సురకత్తి నాగేశ్వరరావు, వైద్యులు డాక్టర్ వినయ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా వీర వెంకట్ సామాజిక బాధ్యతను చాటిచెప్పినట్లు పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు.

## జగన్ అంటే నమ్మకం, చంద్రబాబు అంటే మోసం

- వైసిపి ప్రభుత్వ హాయంలో శాంతి, సుస్థిరత, పటిష్టంగా అండ్ ఆర్డర్.
- కూటమి ప్రభుత్వ హాయంలో అశాంతి, అరాచకం, అటవీక పాలన, క్షీణించిన లా అండ్ ఆర్డర్.
- కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేదు.
- కూటమి ప్రభుత్వం ఐదు కోట్ల మంది రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు పొడుస్తుంది.
- ఉమ్మడి విశాఖ జిల్లాల జెడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర.







**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూన్ 17.**రాష్ట్రంలో ఉన్న ఐదు కోట్ల మంది ప్రజలకు కూటమి ప్రభుత్వం వెన్నుపోటు అనీ, "జగన్ అంటే నమ్మకం – చంద్రబాబు అంటే మోసం" అనే పుస్తకాన్ని ఉమ్మడి విశాఖ జిల్లా చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర మంగళవారం ఆవిష్కరించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గల పార్టీ కార్యాలయంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో "కూటమి ప్రభుత్వం ఐదు కోట్ల మంది రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు" అనే కార్యక్రమాన్ని వైసిపి ముంచంగిపుట్టు మండల అధ్యక్షుడు పాంగి పద్మరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ.. "జగన్ అంటే ఓ నమ్మకం అని, చంద్రబాబు అంటే మోసం" అన్నారు. వైసిపి ప్రభుత్వ హాయంలో శాంతి, సుస్థిరతతో పాటు లా అండ్ ఆర్డర్ పటిష్టంగా అమలైందని, నేటి కూటమి ప్రభుత్వంలో ఆశాంతి, అరాచకం, అటవీక పాలన, రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతుందన్నారు. వైసిపి ప్రభుత్వ హాయంలో కుల,మత వర్గ బేదాలు లేకుండా పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు ప్రజలకు అందించమన్నారు. వైసిపి ప్రభుత్వ హాయంలో గ్రామ స్వరాజ్యం, అధికార వికేంద్రీకరణ ఇంటింటికి సేవలు, విద్యా వైద్యం వ్యవసాయం మహిళల అభ్యుదయనీకి పెద్దపీట వేశామన్నారు. నేటి కూటమి ప్రభుత్వంలో అన్యాయాలు, అబద్ధాలు, విష ప్రచారాలు, దుర్మార్గాలు, వివక్ష, అంతులేని అవినీతి రాజ్యమేలుతుందన్నారు. విద్య వైద్యం వ్యవసాయం ఘోరంగా ఉందని, ఉన్మధ రాజకీయాలు చేస్తున్నారని ప్రభుత్వంపై మండిపడ్డారు. తల్లికి వందనం పథకంలో అర్హులైన లబ్ధిదారులను విస్మరించిందని, అనేక కారణాలతో అర్హులను కూడ తల్లికి వందనం పథకం వర్తించకుండా చేసిందని ప్రభుత్వంపై మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేదని, ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలోనే మహిళల పట్ల అరాచకం జరుగుతుందని, మహిళలు, బాలికలపై అఘాయిత్యాలు, వేధింపులు పెరిగాయి అన్నారు. వైసిపి హయంలో రేషన్ ఇంటింటికి అందించే వారని, నేడు రేషన్ లబ్ధిదారులకు రేషన్ డిపోలకు పంపించి తీవ్ర ఇబ్బందులు గురిచేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వంలో కొందరికి మాత్రమే లబ్ధి చేకూరుతుందని, సాదరణ ప్రజలకు న్యాయం జరగలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నిధులను, రాష్ట్ర ప్రభుత్వం తానే చేస్తున్నట్లు చెప్పుకుంటున్నారని, వైసిపి హాయంలోనే అభివృద్ధి సంక్షేమానికి పునాది వేశామన్నారు. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర సంక్షేమానికి, అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపామని, ప్రస్తుతం అల్లూరి జిల్లాలో ఆ నిధులతోనే అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. వైసిపి కంచుకోటగా ఉన్న అల్లూరి జిల్లాను భవిష్యత్తులోనూ జరుగు అన్ని ఎన్నికల్లో విజయ కేతనం ఎగురవేస్తామన్నారు. వైసిపి జిల్లా కోఆర్డినేటర్ అరబీరు జగబంధు, వైసిపి నేతలు అర్జున్, రామమూర్తి, సర్పంచులు మండి బాబురావు, వెంగడ రమేష్ లు మాట్లాడుతూ.. తల్లికి వందనం పథకంలో లబ్ధిదారులకు వివిధ కారణాలతో అర్హులను అనర్హులుగా ప్రభుత్వం ప్రకటించిందని దీంతో లబ్ధిదారులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారు అన్నారు. భూములు లేని వారికి భూములు ఉన్నట్లు, ఉద్యోగం లేని వారికి ఉద్యోగం ఉన్నట్లు తప్పుడు నివేదిక సృష్టించి అర్హులను ప్రభుత్వం విస్మరించిందని ప్రభుత్వం పై మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో సర్పంచులకు విలువలేదని, నిధులు కొరతతో అభివృద్ధి పనులు ఆగిపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ పథకాల అమలులో కూటమి ప్రభుత్వం విఫలమైందని, ప్రజల పక్షాన పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. మండలం నుండి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా జడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్రకు పంపాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని పార్టీ శ్రేణులకు సర్పంచ్ రమేష్ పిలుపునిచ్చారు. తల్లికి వందనం అనే పేరు మార్చి కూటమి ప్రభుత్వం పిలిచినప్పటికీ ప్రజలు అమ్మ ఒడి అని చెప్పటం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎటువంటి అర్హత లేని కూటమి నాయకులు అజమాయిషీ చలాయిస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదని, పంచాయతీలలో పంచాయతీ సర్పంచులకు ప్రాధాన్యత ఇవ్వాల్సిందే అనీ పెదగూడ సర్పంచ్ బాబురావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సీతమ్మ, వైసిపి నేతలు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, సోషల్ మీడియా కన్వీనర్స్, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఏనుగు బైలు, పెంట్ల గడ్డ గ్రామాలలో దర్తి అబ జన్ బగీదరి అభియాన్ కార్యక్రమం





ప్రజలకు అవగాహన కల్పించిన అధికారులు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 17:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దారకొండ పంచాయతీలో స్థానిక సర్పంచ్ నడిగట్ల రాజు ఆధ్వర్యంలో ప్రత్యేక అధికారి గృహ నిర్మాణ శాఖ ఏఈ సెగ్గే సూరిబాబు పర్యవేక్షణలో జన జాతీయ గౌరవ వర్ష్ వేడుకలలో భాగంగా దర్తి అబ జన్ బగీదరి అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు.ప్రతి ఆదివాసీ కుటుంబానికి పక్కా ఇల్లు, తాగునీటి సరఫరా, విద్యుత్, మరియు ఆరోగ్య సేవలు అందించడమే లక్ష్యం. ఆర్థిక స్వావలంబన: కౌశల అభివృద్ధి, స్వరాజ్య ఉపాధి అవకాశాలు, మరియు వ్యవసాయ సహాయం ద్వారా ఆదివాసీ కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడం. విద్య %డ% ఆరోగ్యం: ఆదివాసీ విద్యార్థులకు గుణాత్మక విద్య, స్కాలర్షిప్‌లు, మరియు ఆరోగ్య సేవలు అందించడం. మౌలిక సదుపాయాలు: ఆదివాసీ గ్రామాలకు పక్కా రోడ్లు, మొబైల్ కనెక్టివిటీ, మరియు ఆరోగ్య, పోషణ, మరియు విద్యా మౌలిక సదుపాయాలు అందించడం కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సిహెచ్ రాజ్యలక్ష్మి, కూటమి నాయకులు కృష్ణ రావు, గోవిందరాజు, ఆశ అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### యోగాంధ్ర విజయవంతం చేయడంలో యంత్రాంగమంతా కష్టపడి పనిచేయాలని

## యోగాంధ్ర కార్యక్రమాన్ని ఒక పండగలా నిర్వహించుకోవాలి





దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 17** :అంకోసా ఫంక్షన్ హాల్ లో జరిగిన సమావేశంలో పాల్గొన్న ఇన్చార్జి మంత్రి బాల ఆంజనేయ స్వామి, విశాఖ లోకసభ ఎం.పీ భరత్, టిడిపి ఇన్చార్జ్ సుధాకర్ , జనసేన పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శివ ప్రసాద్ రెడ్డి ,బిజెపి విజయానంద రెడ్డి , ప్రకాశ్ రెడ్డి సమావేశంలో అధిక సంఖ్యలో పాల్గొన్న టిడిపి, బిజెపి ,జనసేన పార్టీ శ్రేణులు, పలు శాఖల సిబ్బంది అంతర్జాతీయ యోగా దినోత్సవం లో దక్షిణ నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అంకోసా కల్యాణ మండపంలో జరిగిన ముఖ్య సమావే శంలో పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ గారి పాల్గొనే ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా, చరిత్రలో నిలిచిపోయే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం ఒక పండగలా జరుపుకో వాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. టిడిపి ,బీజేపీ, జనసేన శ్రేణులతో మరియు వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన ఈ సమావేశంలో బాధ్యతగా ప్రతి ఒక్కరూ జనాన్ని తరలించి చరిత్రలో విశాఖ నగరం నిలిచే విధం గా కృషి చేయుటలో కీలక పాత్ర వహించాలని వంశీకృష్ణ గారు తెలిపారు. యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనే ప్రతి ఒక్కరికి కూడా బస్సు సదుపాయంతో పాటు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సదుపాయాలు కల్పిస్తామని తెలియ జేశారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , రాష్ట్ర మంత్రి నారా లోకేష్ మరియు మంత్రి వర్గం ఎంతో కృషి చేస్తుందని, యోగాంధ్ర విజయవంతం చేయడం లో యంత్రాంగమంతా కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు.దక్షిణ నియోజకవర్గం లో 37,500 మందికి తగిన బస్సు సదుపాయం, ఆటో సదుపాయం కల్పించడంతోపాటు స్థానిక సచివాలయం సిబ్బంది, ఇంచార్జిలు అందుబా టులో ఉండే విధంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. సమయానికి ప్రతి ఒక్కరూ కేటా యించిన స్థానానికి చేరుకునేలా చూడాలని తెలిపారు. 27 వార్డు ఉడా పార్క్ ఈస్ట్ పాయిం ట్ కాలనీ, కురుపాం సర్కిల్, 29 వార్డ్ ఎంజీ ఎం పార్కు, 30 వార్డ్ వాసవాని పాలెం, అప్పు గర్, 31 వ వార్డు ఎంజీఎం పార్కు, ఉడా పార్క్, సాగర్ నగర్, 32వ ఎంజిఎం పార్క్ , 33వ వార్డు సాగర్ నగర్, ఉడా పార్కు, 34 సాగర్ నగర్ ఉడా పార్క్, 35వ వార్డు సాగర్ నగర్ జంక్షన్, 36వ వార్డు అప్పుగర్ , 37వ వార్డు సాగర్ నగర్ అప్పుగర్ , 38 వార్డు సాగర్ నగర్ ,అప్పుగర్, 39వ సాగర్ నగర్ 41 ఋషి కొండ ప్రాంతాలకు కేటాయించడం జరిగిందని తెలియజేశారు. కార్యక్రమంలో ఇన్చార్జి మంత్రి బాలాంజనేయులు , లోక్ సభ ఎంపీ. భరత్ గారు, దక్షిణ టిడిపి ఇన్చార్జ్ సుధాకర్, జనసేన పార్టీ టెక్స్ట్ యోజన పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శివ ప్రసాద్ రెడ్డి, బిజెపి పెద్దలు విజయనందర్ రెడ్డి గారు ,ప్రకాష్ రెడ్డి మరియు వివిధ వార్డులు కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులు, జోనల్ కమిష నర్ మల్లయ్య నాయుడు, ఏపీడి పద్మావతి, సి ఓ లు, ఆర్ పి లు ఇతర సిబ్బంది,అధిక సంఖ్య లో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు..

## డిపి ఆర్ఓ గా బాధ్యతలు స్వీకరించిన కె బి ఎం సింగ్





**స్టాప్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,జూన్ 17:** జిల్లా పౌర సంబంధాల అధికారిగా కె. బాలామాన్ సింగ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ డిపి ఆర్ ఓ విధులు నిర్వహిస్తున్న పి. గోవిందరాజులును సాదారణ బదిలీలలో భాగంగా శ్రీకాకుళం డిపి ఆర్ ఓగా ప్రభుత్వం బదిలీ చేసింది.ఈమేరకు ఆయన మంగళవారం విధుల నుండి రిలీవ్ అయ్యారు. గోవిందరాజులకు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు ఉద్యోగులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా బదిలీపై వెళుతున్న డిపి ఆర్ ఓ గోవిందరాజులు మాట్లాడుతూ గత మూడేళ్ల నుండి ప్రభుత్వ ప్రచార కార్యక్రమాలలో సహకారం అందించిన అధికారులకు, పాత్రికేయులకు ధన్యావాదాలు తెలియ జేసారు. అల్లూరి సీతారామ రాజు జిల్లాలో సేవలందించడం సంతృప్తికరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పౌర సంబంధాల అధికారి పి.రాములు, సీనియర్ సహాయకులు పి.శ్రీనివాసరావు, జూనియర్ సహాయకులు కె.సంధ్యారాణి, వరలక్ష్మి, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## ఇది ప్రజాస్వామ్యమా..? రెడ్ బుక్ రాజ్యాంగమా?

**చిత్తూరు: పెన్ పవర్, జూన్ 17** చంద్రబాబు సొంత నియోజకవర్గం కుప్పంలో మహిళను చెట్టుకు కట్టేసి కొట్టారంటే ఇది ప్రజాస్వామ్యమా లేక రెడ్ బుక్ రాజ్యాంగమా అని వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ మంత్రి ఆర్కే రోజా మండిపడ్డారు. , ఏ రాష్ట్రంలోనైనా ఇలా జరుగుతుందా, ఒక మహిళను చెట్టుకు కట్టేసి కొట్టడం ఎక్కడైనా చూశామా అని ప్రశ్నించారు. టీడీపీ నాయకుడే మహిళను చెట్టుకు కట్టేసి కొట్టడం అత్యంత దారుణమన్నారు. కుప్పం నియోజకవర్గంలో మహిళను చెట్టుకు కట్టేసిన టీడీపీ కార్యకర్త ఘటనను మాజీ మంత్రి ఆర్ కే రోజా తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆమె ఓ వీడియో రిలీజ్ చేశారు.

**మాజీ మంత్రి ఆర్కే రోజా ఏమన్నారంటే..**

చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తరువాత ఇది ప్రజాస్వామ్యామా? రెడ్‌బుక్ రాజ్యమా అనే అనుమానం కలిగే విధంగా రాష్ట్రంలో ప్రతి రోజు మహిళలు, బాలికలపై దాడులు చేయడం, అత్యాచారాలు చేయడం, హత్యలు చేయడం, చెట్టుకు కట్టేసి కొట్టడం..ఇది ఏ రాష్ట్రంలోనైనా జరుగుతున్నాయా? ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే జరుగుతుందంటే ఇక్కడ చంద్రబాబు గానీ, పవన్ కళ్యాణ్ గానీ, హోం మంత్రి అనితా మహిళల పట్ల ఎలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో, మహిళల రక్షణను ఎలా గాలికి వదిలేశారో అందరికీ అర్థమవుతోంది.

**అమ్మాయిని కట్టేసి కొట్టడం నిజం కాదా?**

అధికారంలోకి వచ్చినప్పుడు ఏం చెప్పారండి..చంద్రబాబు అంటారు..ఎవరైనా అడపిల్లల జోలికి వస్తే అదే వాళ్లకు చివరి రోజు అవుతుందని అన్నారు. మరి మీ సొంత నియోజకవర్గంలో భర్త అప్పు చేశాడని భార్యను చెట్టుకు కట్టేసి కొడుతుంటే మీరు ఏం చర్యలు చేపట్టారు. వీళ్లకు ఎక్కడి నుంచి ధైర్యం వచ్చిందని నేను అడుగుతున్నాను. మీ పార్టీకి సంబంధించిన టీడీపీ నాయకుడు ఒకడు ఈ అమ్మాయిని కట్టేసి కొట్టడం నిజం కాదా? అతనికి ఎక్కడి నుంచి ధైర్యం వచ్చింది. కొడుకు ముందు అమ్మను కట్టేసి కొట్టారంటే ఈ రోజు పోలీసులను చూసినా భయం లేదు. చంద్రబాబును, హోం మంత్రిని చూసినా మీ పార్టీ వాళ్లకు భయం లేకుండా పోయింది. ఎందుకంటే లోకేష్ చెప్పినట్లు ఎవరు ఎక్కువగా హింస చేస్తే, ఎవరు ఎక్కువ దాడులు చేస్తే మీ గుడ్‌లుక్స్‌లో ఉండొచ్చు అన్నట్లుగా రాష్ట్రవ్యాప్తంగా అరాచకం సృష్టిస్తున్నారు.

**సిగ్గుచేటు**

రాష్ట్రంలో మహిళా హోంమంత్రి ఉండి కూడా మహిళలపై జరిగే దాడులను అరికట్టలేకపోతున్నారంటే అనిత నిర్లక్ష్యానికి నిదర్శనం కాదా? పరిటాల సునీత నియోజకవర్గం రాప్తాడులో చిన్న అమ్మాయిని 14 మంది కలిసి రేప్ చేస్తే కనీసం ఆవిడ వెళ్లి పలకరించలేదు.అనంతపురంలో ఒక గిరిజన ఇంటర్ మీడియట్ స్టూడెంట్‌ను చంపేశాడు. పోలీసుల నిర్లక్ష్యం వల్ల ఆ అమ్మాయి చనిపోతే అక్కడికి వెళ్లి హోంమంత్రి ఏమైనా చర్యలు చేపట్టారా?. ఎన్నికల తరువాత మాత్రం ఆవిడ గొప్పగా చెప్పింది. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాడు కాబట్టి ఆంధ్రప్రదేశ్‌లో మహిళలంతా గుండెలపై చేతులు పెట్టుకొని ప్రశాంతంగా నిద్రపోవచ్చు అని భారీ డైలాగ్ కొట్టింది. కనీసం కుప్పంలో కూడా మహిళలు ప్రశాంతంగా పండుకునే పరిస్థితి లేదు. ఈ రోజు హోం మంత్రి సెల్‌ఫోన్‌లో వీడియో కాల్ చేసి బాధిత మహిళను పరామర్శిస్తుందంటే ఆవిడ అహంకారానికి నిదర్శనం కాదా?. మహిళలకు, ప్రజలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత హోంమంత్రికి ఉంటుంది. ఇంతకంటే ఏదో పని ఉన్నట్లు బిజీబిజీగా ఉంటున్నట్లు బాధిత కుటుంబాన్ని పరామర్శించడం లేదు.

# అధిక కమీషన్లతో ఏజెంట్ల దోపిడీ







**తల్లికి వందనం పథకం డబ్బులు కోసం తల్లుల తిప్పలు**

**చింతపల్లి పెన్ పవర్, జూన్ 17::–**చింతపల్లి మండల కేంద్రంలో 'తల్లికి వందనం' పథకం ఇప్పుడు తల్లులకు తలనొప్పిగా మారింది. పథకం కింద తమ పిల్లలకు అందాల్సిన డబ్బుల కోసం ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ తదితర బ్యాంకు ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చింతపల్లి ప్రాంతంలో బ్యాంకులతో పాటు ప్రైవేటు నగదు పంపిణీ కేంద్రాల చుట్టూ తల్లులు పడిగాపులు కాయాల్సిన దుస్థితి నెలకొంది. తమ సొమ్మును విత్‌డ్రా చేసుకోవడానికి గంటల తరబడి క్యూలలో నిలబడాల్సి వస్తోందని, కొన్ని చోట్ల సాంకేతిక సమస్యల వల్ల నిధులు అందడం లేదని తల్లులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని, కొంతమంది ప్రైవేటు ఏజెంట్లు లబ్ధిదారుల నిస్సహాయతను సొమ్ము చేసుకుంటున్నారు. నగదు విత్‌డ్రాపై అధిక మొత్తంలో కమీషన్లు వసూలు చేస్తున్నారని, ఇది తమకు అదనపు భారంగా మారిందని తల్లులు వాపోతున్నారు. వంద రూపాయలకు 10 నుండి 20 రూపాయల వరకు కమీషన్‌గా వసూలు చేస్తున్నారని, ముఖ్యంగా నిరక్షరాస్యులు, వృద్ధుల నుంచి ఈ దోపిడీ అధికంగా జరుగుతోందని వారు ఆరోపిస్తున్నారు.

అధిక కమీషన్ల దందా కేవలం ప్రైవేటు ఏజెంట్లకు మాత్రమే పరిమితం కాలేదు. ఆశ్చర్యకరంగా, ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంక్ (పోస్ట్ ఆఫీస్) లలో కూడా కొంతమంది సిబ్బంది ఇదే తరహా కమీషన్లకు పాల్పడుతున్నారని ఖాతాదారులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. దీంతో ఎవరిని నమ్మాలో తెలియని పరిస్థితి నెలకొందని తల్లులు వాపోతున్నారు. దీనిపై అధికారులు తక్షణమే దృష్టి సారించాలని, లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిధులు అందేలా చూడాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ విషయమై అధికారులు తక్షణం స్పందించి, మధ్యవర్తుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తున్నారు, చింతపల్లి మరియు జీకే వీధి మండలాలకు చెందిన మహిళలు చింతపల్లి మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్, గ్రామీణ బ్యాంకులతో పాటు ఏటీఎంలు, స్పైస్ మని వంటి ప్రైవేట్ లావాదేవీల కేంద్రాల వద్ద నగదు కోసం గంటల తరబడి బారులు తీరారు. ఈ బ్యాంకులు క్యాష్ లేదు, సాంకేతిక సమస్యలు వంటి బోర్డులు ఏర్పాటు చేసి లావాదేవీలను నిలిపేయడంతో తల్లుల ఆశలు కలవరం చెందాయి. కంప్యూటర్ పనిచేయడం లేదంటున్నారు. మూడు రోజుల నుంచి వస్తున్నా, ఇంకా డబ్బు చేతికి రాలేదు అంటూ ఓ లబ్ధిదారిణి ఆవేదన వ్యక్తం చేశారు. మరో తల్లి మాట్లాడుతూ పొద్దున్నే వచ్చాం, మధ్యాహ్నం అయినా తన వంతు రాలేదు. గంటల తరబడి బ్యాంకు ఎదుట నిల్చొన్నాం అన్నారు. దూర గ్రామాల నుంచి ప్రయాణించి వచ్చిన వృద్ధ తల్లులు రవాణా ఖర్చులు భరించి ఖాళీ చేతులతో వెనుదిరిగి వెళ్లాల్సిన దుస్థితి ఎదురవుతోంది. వర్షంలో తడుస్తూ, గొడుగులు పట్టుకుని క్యూ లైన్లలో నిలబడుతున్న దృశ్యాలు చూస్తే వారి ఆవేదన స్ప%ఎ%ష్టంగా అర్థమవుతోంది. ఈ పరిస్థితుల్లో నగదు అందకపోవడం, వలన తల్లికి వందనం పథకంపై మహిళల్లో అసంతృప్తి వెల్లివిరుస్తోంది. ఈ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం, బ్యాంకింగ్ వ్యవస్థ తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మొబైల్ బ్యాంకింగ్ వాహనాలు, ప్రత్యేక నగదు పంపిణీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## నాదెండ్ల మండలంలో ఇద్దరు రైతులు ఆత్మహత్య

- గిట్టుబాటు ధర లేక అప్పుల పాలైన రైతులు
- ఇవి ప్రభుత్వ హత్యలేనన్న మాజీ మంత్రి విడదల రజిని
- తక్షణం ప్రభుత్వం నష్టపరిహారం ప్రకటించాలని డిమాండ్
- చిలుకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రి వద్ద బాధిత కుటుంబాలను పరామర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి విడదల రజిని



**చిలుకలూరిపేట: పెన్ పవర్, జూన్ 17::–** పల్నాడు జిల్లా నాదెండ్ల మండలంలో గిట్టుబాటు ధరలు లేక, పంటలు అమ్ముకోలేని స్థితిలో అప్పులపాలై ఇద్దరు రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని మాజీ మంత్రి విడదల రజిని తెలిపారు. చిలుకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రి వద్ద బాధితు కుటుంబాలను ఆమె పరామర్శించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఈ ఇద్దరు రైతుల మరణాలు ప్రభుత్వ హత్యలేనని మండిపడ్డారు. రాష్ట్రంలో ఏ ఒక్క పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఇంకా ఆమె ఏమన్నారంటే...**

నాదెండ్ల మండలంలో గోపాలరావు, ఆదినారాయణ అనే ఇద్దరు రైతులు ఆత్మహత్యలు చేస్తున్నారు. నాదెండ్లలోనే వీరు వ్యసాయం చేసుకుంటూ జీవిస్తున్నారు. ఈ ఏడాది వారు పండించిన మిర్చి, పత్తి, పొగాకు పంటలకు గిట్టుబాటు ధరలు లేక, ఆర్థికంగా నష్టపోయి, అప్పుల పాలై చివరికి వారు బలవన్మరణంకు పాల్పడ్డారు. కూటమి ప్రభుత్వ అసమర్థత వల్ల జరిగిన మరణాలు ఇవి. ఏడాది కాలంగా ఏ ఒక్క పంటకూ కనీస గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలమైంది. రైతులు ధరల కోసం రోడ్డెక్కినా కూడా ప్రభుత్వం ఏ మాత్రం స్పందించలేదు. ఇటీవలే వైయస్ జగన్ గుంటూరు మిర్చియార్డ్, పొదిలి పొగాకూ వేలం కేంద్రాలను సందర్శించి రైతుల గోడుపై కూటమి ప్రభుత్వాన్ని నిలదీశారు. గిట్టుబాటుధర కల్పించకపోతే రైతులతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. రైతులను ఆదుకుంటున్నామంటూ మాయమాటలు చెప్పి, తరువాత పట్టించుకోకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే నేడు నాదెండ్ల మండలంలో ఇద్దరు రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. వారు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి ఉంటే, వారు ఈ రోజు ఇలా ప్రాణాలను కోల్పోవాల్సి వచ్చేదా? మృతి చెందిన రైతు కుటుంబాలకు ప్రభుత్వం తక్షణం ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి. వైయస్ జగన్ ప్రభుత్వంలో రైతులు ఆత్మహత్యలు చేసుకోవద్దని, వారి పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడం, పంటలు నష్టపోయే సమయంలో తక్షణం పరిహారం చెల్లించడం, పెట్టుబడి సాయంను అందించడం ద్వారా వడ్డీ వ్యాపారుల బారిన పడకుండా చర్యలు తీసుకున్నారు. రైతుభరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి విత్తనం నుంచి విక్రయం ద్వారా రైతుకు అండగా నిలబడ్డారు. ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసి ఆదుకున్నారు.

**కుప్పం ఘటనపై చంద్రబాబు వివరణ ఇవ్వాలి**

కుప్పంలో అప్పు వసూలు కోసం స్థానిక టీడీపీ నాయకుడు ఓ మహిళను చెట్టుకు కట్టేసి, ఎలా హింసించారో ప్రజలంతా చూశారు. ఈ రాష్ట్రంలో అసలు శాంతిభద్రతలు ఉన్నాయా అనే అనుమానాలు కలుగుతున్నాయి. మహిళలపై అడుగడుగునా అఘాయిత్యాలు, అరాచకాలు జరుగుతున్నా కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. వైయస్ జగన్ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన దిశాయాప్, దిశా పోలీస్ స్టేషన్లను కుట్రపూరితంగా తీసేశారు. దీనితో మహిళలకు ఎటువంటి రక్షణ లేని పరిస్థితి ఏర్పడింది. తన నియోజకవర్గంలో జరిగిన ఈ దారుణంపై సీఎం చంద్రబాబు ప్రజలకు వివరణ ఇవ్వాలి. రెడ్‌బుక్ రాజ్యాంగంతో రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్నారు.

## డీలిమిటేషన్‌కు అంతా రెడీ .. నియోజకవర్గాల పునర్విభజనకు లైన్‌క్లియర్

**తొలుత జనగణన.. కులగణన..**

**అనంతరం శాసనసభ స్థానాల పునర్విభజన ప్రక్రియ**

**ఏపీకి అదనంగా 50.. తెలంగాణకు అదనంగా 15**

**రాష్ట్ర విభజన తర్వాత ఇదే తొలిసారి**

**పెన్ పవర్, జూన్ 17::–:** దేశంలో జన గణన చేపట్టడానికి అనుమతిస్తూ కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ సోమవారం జారీ అయ్యింది. వచ్చే ఏడాది నాటికి జన గణన, కులగణన పూర్తి కానుంది. కొత్త జనాభా లెక్కల ఆధారంగా దేశ వ్యాప్తంగా లోక్‌సభ స్థానాలు.. శాసనసభ స్థానాల పునర్విభజన ప్రక్రియను ఎన్నికల సంఘం చేపట్టనుంది. ఇందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో శాసనసభ స్థానాలను పెంచుతూ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టనున్నట్లు సమాచారం.

**రాష్ట్ర విభజన జరిగిన 11 ఏళ్ల తర్వాత...**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర విభజన జరిగిన 11 ఏళ్ల తర్వాత రెండు రాష్ట్రాల శాసన సభల్లో స్థానాల పెంపునకు లైన్ క్లియర్ కావడం గమనార్హం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విభజిస్తూ 2014, మార్చి 1న ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం–2014ను కేంద్రం జారీ చేసింది. దీంతో 2014, జూన్ 2న తెలంగాణ కొత్త రాష్ట్రంగా ఆవిర్భవించింది. రాజ్యాంగంలోని 170వ అధికరణలోని సెక్షన్–15 ప్రకారం శాసనసభ స్థానాలను ఆంధ్రప్రదేశ్‌లో 175 నుంచి 225కు, తెలంగాణలో 119 నుంచి 134కు పెంచుతూ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని విభజన చట్టం–2014లో సెక్షన్–26(1) ద్వారా ఎన్నికల సంఘానికి కేంద్రం నిర్దేశించింది. విభజన చట్టం ప్రకారం 2019 నాటికే రెండు రాష్ట్రాల్లో శాసనసభ స్థానాలను పెంచుతూ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను ఎన్నికల సంఘం, కేంద్రం పూర్తి చేస్తాయని రాజకీయపార్టీలు ఆశిస్తూ వచ్చాయి. కానీ.. ఆ ఆశలు అడియాసలయ్యాయి.


**జన గణనతో ముడిపెట్టిన కేంద్రం**

జమ్మూ కశ్మీర్‌లో శాసనసభ స్థానాల పునర్విభజనకు 2022, మే 5న కమిషన్‌ను ఏర్పాటు చేస్తూ కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లోనూ శాసనసభ స్థానాలను పెంచేలా కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని కోరుతూ సుప్రీం కోర్టులో కె.పురుషోత్తం రెడ్డి రిట్ పిటిషన్ దాఖలు చేశారు. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటీశ్వర్ సింగ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో శాసనసభ స్థానాలను పెంచుతూ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టడంపై కేంద్రం అభిప్రాయాన్ని సుప్రీం కోర్టు కోరింది. దేశంలో జన గణన ప్రక్రియ 2026లో పూర్తవుతుందని.. ఆ తర్వాతే విభజన చట్టంలో సెక్షన్–26(1) ప్రకారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో శాసనసభ స్థానాల పెంపునకు నియోజకవర్గాల పునర్విభజన చేపడతామని స్పష్టం చేస్తూ అడిషనల్ సొలిసిటర్ జనరల్ కేఎం నటరాజ్ సుప్రీంకోర్టుకు స్పష్టం చేశారు. ఈ పిటిషన్‌పై తీర్పును ఏప్రిల్ 30న సుప్రీం కోర్టు ద్విసభ్య ధర్మాసనం రిజర్వు చేసింది.

**ప్రజల సౌకర్యం.. పాలన సౌలభ్యమే ప్రాతిపదికగా:**

జన గణన ఆధారంగానే నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలన్న అంశం ఏపీ విభజన చట్టంలో ఎక్కడా లేదు. ప్రజల సౌకర్యం, పాలన సౌలభ్యం, భౌగోళికంగా సమస్యలు తలెత్తకుండా శాసనసభ స్థానాలను పెంచుతూ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని మాత్రమే ఎన్నికల సంఘానికి విభజన చట్టం నిర్దేశించింది. కానీ.. కేంద్రం జన గణనతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో శాసనసభ స్థానాల పునర్విభజనను ముడిపెట్టడం గమనార్హం. వాస్తవానికి జన గణన 2020లో ప్రారంభమై 2021 నాటికి పూర్తి కావాలి. కానీ.. 2020 ఫిబ్రవరి నుంచి 2022 వరకూ కరోనా మహమ్మారి మూడు విడతలుగా దేశ వ్యాప్తంగా ప్రబలింది. దీంతో జన గణనను అప్పట్లో కేంద్రం వాయిదా వేసింది. అంతలోనే 2024 సార్వత్రిక ఎన్నికలు ముంచుకు రావడంతో ఆ అంశం మరుగున పడింది.

## ఎయిర్‌పోర్టులో మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డిని అడ్డుకున్న పోలీసులు



**పెన్ పవర్, జూన్ 17::–:** వైసీపీ ముఖ్య నాయకుడు, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి కి మరో బిగ్ షాక్ తగిలింది. లిక్కర్ స్కామ్ కేసులో ఆయనపై అభియోగాలు వస్తున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇవాళ ఉదయం బెంగళూరు నుంచి శ్రీలంక రాజధాని కొలంబో వెళ్తుండగా.. బెంగళూరు లోని కెంపెగౌడ ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్టులో భద్రతా సిబ్బంది ఆయనను ఆపేశారు. ఇప్పటికే ఆయనపై లుకౌట్ నోటీసులు అమల్లో ఉన్నందున చెవిరెడ్డిని అదుపులోకి తీసుకున్నామని పోలీసులు స్పష్టం చేశారు.

కాగా, లిక్కర్ స్కామ్ కేసులో సిట్ ఇప్పటికే దర్యాప్తును మరింత ముమ్మరం చేసింది. కేసుతో చెవిరెడ్డికి ఉన్న సంబంధాలపై ఇటీవలే అధికారులు ఆయన గన్‌మెన్ ఏఆర్ మదన్ రెడ్డి ని విచారించింది. అయితే, అనూహ్యంగా ఇవాళ మదన్ రెడ్డి, సిట్ అధికారులపై సంచలన ఆరోపణలు చేస్తూ ప్రభుత్వానికి సంచలన లేఖ రాశాడు. ఆ లేఖలో లిక్కర్ స్కామ్ కేసులో తాము చెప్పినట్టు రాసి.. సంతకం చేయమని సిట్ అధికారులు తనపై ఒత్తిడి తెచ్చారని పేర్కొన్నారు. తన కంటే ముందు విచారణకు హాజరైన గిరి కూడా తాము చెప్పినట్లుగా విన్నాడని అధికారులు తనతో అన్నారని తెలిపాడు. అదేవిధంగా విచారణకు తాను యూనిఫాంలో వెళ్లినందుకు తిట్టారని.. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి లిక్కర్ స్కామ్‌తో సంబంధం ఉందని చెప్పమన్నారని వివరించాడు. తప్పుడు స్టేట్‌మెంట్ ఇవ్వనని చెప్పినందుకు తనపై 10 మంది అధికారులు దాడికి దిగారని.. ఇకపై ఒంటరిగా సిట్ విచారణకు వెళ్లేది లేదని లేఖలో మదన్ రెడ్డి స్పష్టం చేశాడు.

# యోగా మన వారసత్వ సంపద

**కర్నూలు బ్యూరో, పెన్ పవర్, జూన్ 17::–** వేల సంవత్సరాల నుండి వస్తున్న యోగా మన వారసత్వ సంపద అని, చదువుతో పాటు ఆరోగ్యంగా ఉండడం కూడా ముఖ్యమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి.భరత్ పేర్కొన్నారు. ఇవాళ ఉదయం కర్నూలు నగరంలోని అవుట్ డోర్ స్టేడియంలో మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు, విద్యార్థులు ఎన్ సీసీ విద్యార్థులు, మహిళలు, అధికారుల భాగస్వామ్యంతో 5వేల మందితో నిర్వహించిన థీమాటిక్ యోగా ప్రదర్శన నిర్వహించారు.. యోగా శిక్షకులు మునిస్వామి యోగా ప్రోటోకాల్ ప్రకారం యోగాసనాలు వేయించారు.

అనంతరం భరత్ మాట్లాడుతూ.. యోగా కార్యక్రమంలో పాల్గొనేందుకు దాదాపు 11లక్షల మంది రిజిస్ట్రేషన్ చేసుకుని, కర్నూలు జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని అభినందించారు. యోగా ఐదు వేల సంవత్సరాల నుండి మనకు వారసత్వంగా వస్తోందని, యోగా వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం లభిస్తుందని మంత్రి పేర్కొన్నారు. విద్యార్థులు విద్యతో పాటు యోగా చేయడం అలవర్చుకోవాలని తెలిపారు. ప్రజలకు యోగా పట్ల అవగాహన కల్పించి, ఆరోగ్యంగా ఉండాలన్న సంకల్పంతో మే 21 నుండి జూన్ 21 వరకు నెల రోజుల పాటు యోగా కార్యక్రమాలు నిర్వహించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు చర్యలు తీసుకున్నారన్నారు.

ఈనెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా దేశ ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి విశాఖపట్నం సముద్రతీరంలో ఐదు లక్షల మందితో నిర్వహించనున్న యోగా కార్యక్రమంలో పాల్గొంటున్నారని, ఈ యోగా కార్యక్రమం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించేలాగా ఉంటుందని మంత్రి తెలిపారు.

ఈకార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, కర్నూలు ఆర్డిఓ సందీప్ కుమార్, సీఈవో సెట్కూర్ వేణుగోపాల్, జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి, ఎన్ సి సి కల్నల్ ప్రసాద్, డిస్ డి ఓ భూపతి రావు, కార్పొరేటర్ పరమేష్, ఆయుష్ డా.ప్రసాద్, మునిస్వామి, జిల్లా యోగా సంఘం కార్యదర్శి అవినాష్, జిల్లా అధికారులు, మున్సిపల్ శాఖ సిబ్బంది, మెప్మా సిబ్బంది, ఎన్సీసీ విద్యార్థులు, సాధారణ ప్రజలు యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లా సమగ్రాభివృద్ధికి చర్యలు



**కర్నూలు బ్యూరో, పెన్ పవర్, జూన్ 17::–:** కర్నూలు జిల్లా సమగ్రాభివృద్ధికి అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం కల్లూరు మండలం లక్ష్మీపురం గ్రామం జగన్నాథ గట్టు వద్ద ఉన్న టిడ్కో గృహాలకు ఎదురుగా ఆరు ఎకరాల్లో గ్రీన్ కో కంపెనీ సిఎస్ఆర్ నిధులతో నిర్మిస్తున్న క్రికెట్ స్టేడియం, క్రీడా కాంప్లెక్స్ కు మంత్రి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ల, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ.శ్యామ్ బాబు, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఈసందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ.. హైవే దగ్గరలో క్రికెట్ స్టేడియం ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయమన్నారు. ఈ స్టేడియం ఏర్పాటు కర్నూలు జిల్లాలో అభివృద్ధికి చిహ్నంగా నిలుస్తుందన్నారు. అదేవిధంగా కోడుమూరు నియోజకవర్గంలో బాల సాయిబాబా స్కూల్ పక్కన ఉన్న ఏసీఏ క్రికెట్ గ్రౌండ్ లో కూడా స్టేడియం అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. క్రీడల వల్ల జీవితంలో కూడా చాలా క్రమశిక్షణ కలిగి ఉంటారని మంత్రి తెలిపారు. గ్రీన్ కో కంపెనీ పి4 విధానం ద్వారా ముందుకు వచ్చి సీఎస్ఆర్ కింద స్టేడియం నిర్మించడం అభినందించాల్సిన విషయమన్నారు.

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ.శ్యామ్ బాబు, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొని ప్రసంగించగా, కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు, గ్రీన్ కో కంపెనీ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్ రావు, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, గ్రీన్ కోఅసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాయుడు, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మహిళను చెట్టుకు కట్టేసి వీరబాదుడు -చంద్రబాబు ఆగ్రహం

**కుప్పం :పెన్ పవర్, జూన్ 17::–:** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సొంత నియోజకవర్గమైన కుప్పం లో పట్టపగలు జరిగిన ఓ అమానుష ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. అప్పు తీర్చలేదన్న కారణంతో ఓ మహిళను అత్యంత దారుణంగా చెట్టుకు కట్టేసిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనపై తక్షణమే విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు.

వివరాల్లోకి వెళితే, కుప్పం మండలం నారాయణపురం గ్రామానికి చెందిన శిరీష , ఆమె భర్త తిమ్మరాయప్ప మూడేళ్ల క్రితం అదే గ్రామానికి చెందిన మునికన్నప్ప అనే వ్యక్తి వద్ద రూ.80వేలు అప్పుగా తీసుకున్నారు. కాలక్రమేణా వడ్డీ పెరిగి అప్పు భారం అధికమైంది. ఈ క్రమంలో భర్త తిమ్మరాయప్ప భార్యాబిడ్డలను వదిలి గ్రామం విడిచి వెళ్లిపోయాడు. శిరీష మాత్రం గ్రామంలోనే ఉంటూ కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తోంది.

ఈ నేపథ్యంలో, తనకు రావాల్సిన డబ్బుల కోసం శిరీష ఇంటికి మునికన్నప్ప వెళ్లాడు. అక్కడ ఆమెను అసభ్య పదజాలంతో దూషిస్తూ, బలవంతంగా ఇంట్లోంచి బయటకు లాక్కొచ్చి, గ్రామస్థులందరూ చూస్తుండగానే సమీపంలోని వేప చెట్టుకు తాడుతో కట్టేశాడు. "డబ్బులు ఎప్పుడు ఇస్తావు?" అంటూ ఆమెను వేధించాడు. ఈ దారుణాన్ని అక్కడున్న కొందరు వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది.

ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తక్షణమే స్పందించారు. జిల్లా ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. నిందితులను ఇప్పటికే అరెస్ట్ (చేసినట్లు ఎస్పీ ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్రంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, శాంతిభద్రతల పరిరక్షణలో అలసత్వం వహించవద్దని పోలీసు ఉన్నతాధికారులను సీఎం తీవ్రంగా హెచ్చరించారు. బాధితురాలి కుటుంబానికి అన్ని విధాలా అండగా నిలవాలని స్థానిక అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.